తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
03 - 02 - 2026

# మోత్కూరు మున్సిపల్ బరిలో 49 మంది అభ్యర్థులు

## 12 వార్డుల్లో పోటీలో ఉన్న కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, స్వతంత్ర అభ్యర్థులు




**ప్రజావారధి/మోత్కూరు**

మోత్కూరు మున్సిపాలిటీలోని 12 వార్డుల్లో 49 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. మున్సిపల్ రెండవ సాధారణ ఎన్నికల్లో భాగంగా మంగళవారం నామినేషన్ల ఉపసంహరణ అనంతరం మున్సిపాలిటీలో పోటీలో ఉన్న అభ్యర్థులను, వారికి కేటాయించిన గుర్తులను కమిషనర్ కె.సతీష్ కుమార్ ప్రకటించారు. మున్సిపల్ ఎన్నికల్లో 12 వార్డుల్లో 80 మంది అభ్యర్థులు 107 నామినేషన్లు దాఖలు చేయగా ఉపసంహరణ అనంతరం 31 మంది తమ నామినేషన్లను ఉపసంహరించుకోగా 49 మంది అభ్యర్థులు పోటీలో నిలిచినట్టు తెలిపారు. 1వ వార్డులో చొల్లేటి నరేష్ (బీఆర్ఎస్), పల్లెర్ల వెంకన్న (కాంగ్రెస్), మోత్కూరు బ్రహ్మాచారి (బీజేపీ), గుమిడెల్లి పరశురాములు(స్వతంత్ర), 2వ వార్డులో కుర్మిళ్ల ప్రమీల (కాంగ్రెస్), పత్తి ఉమాపార్వతి(బీజేపీ), మిత్రి మరియమ్మ (బీఆర్ఎస్), చింత గాయత్రి(స్వతంత్ర), బోయినపల్లి లక్ష్మీ (స్వతంత్ర), 3వ వార్డులో బెల్లంకొండ అంజయ్య (బీజేపీ), సుల్తాన్ స్వామి (బీఆర్ఎస్), సుల్తాన్ మనోజ్‌కుమార్ (కాంగ్రెస్), బెల్లంకొండ విజయ (స్వతంత్ర), రేవల్లి రవిప్రసాద్ (స్వతంత్ర), 4వ వార్డులో కస్తూరి జ్యోతి (కాంగ్రెస్), కొండ శోభ (బీఆర్ఎస్), దొంతరబోయిన ధనలక్ష్మీ (బీజేపీ), దొంతరబోయిన భారతమ్మ (స్వతంత్ర), 5వ వార్డులో కోక రేణుక (బీఆర్ఎస్), బద్దం నిషిత (బీజేపీ), మొగుళ్ల స్వాతి (సీపీఐ), మలిపెద్ది రజిత (స్వతంత్ర), మొగుళ్ల అనురాధ (స్వతంత్ర), 6వ వార్డులో కందుకూరి నవనీత (బీజేపీ), గడ్డం స్వప్న (కాంగ్రెస్), దాసరి తిరుమలేష్ (బీఆర్ఎస్), 7వ వార్డులో ఏశబోయిన రమణ (బీజేపీ), గనగాని శైలజ (కాంగ్రెస్), దొంతోజు శ్రీలత (బీఆర్ఎస్), 8వ వార్డులో ఎడ్ల రమాదేవి (బీజేపీ), కూరపాటి జయమ్మ (సీపీఎం), పన్నాల శ్రీవిద్య (కాంగ్రెస్), కర్నాటి ఉమారాణి (స్వతంత్ర), 9వ వార్డులో బీసు శ్రీకాంత్ (కాంగ్రెస్), మన్నె భీమయ్య (బీఆర్ఎస్), మరాటి విజయలక్ష్మీ (బీజేపీ), 10వ వార్డులో గొడుగు చంద్రమౌళి (బీజేపీ), నల్ల మధు (బీఆర్ఎస్), వర్రె మహేందర్ (కాంగ్రెస్), అన్నెపు మంజుల (విద్యార్థుల రాజకీయ పార్టీ), 11వ వార్డులో కారుపోతుల వెంకన్న (కాంగ్రెస్), పసల మరియన్న (బీఆర్ఎస్), పోచం సోమయ్య (బీజేపీ), సుదగాని ఆంజనేయులు (స్వతంత్ర), 12వ వార్డులో కూరెళ్ల పద్మ (బీఆర్ఎస్), మాదు సోమేశ్వరి (బీజేపీ), మెంట రమణ(కాంగ్రెస్), కూరెళ్ల సువర్ణ (స్వతంత్ర), మెంట జయమ్మ (స్వతంత్ర) పోటీలో ఉన్నారు.